ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సకాలంలో నిర్ణయాలు, వనరుల సమర్థ నిర్వహణ , దౌత్య సంబంధాల ద్వారా మన దేశం పశ్చిమాసియా సంక్షోభాన్ని దాటగలిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. మన దేశంలో పెరుగుతున్న కాలేయ సంబంధ వ్యాధులు , డయాబెటిస్ కేసులను ఎదుర్కొనేందుకు ఉద్యమ స్థాయిలో అవగాహన , నివారణ పెంచాలని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.
3. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీన ప్రారంభమవుతాయి.
4. ఫీఫా ప్రపంచ కప్ ఫుట్ బాల్ టోర్నమెంట్ లో రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ లు ఈరోజు ప్రారంభమవుతాయి.

**FUR. REV. EVE PM- RAJASTHAN:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు రాజస్థాన్‌లో 1.05 లక్షల కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇది రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, ఇంధనం, రవాణా, ఉపాధి కల్పనకు పెద్ద ఊపునిచ్చింది. తన ఒక రోజు పర్యటనలో భాగంగా, ప్రధానమంత్రి జోధ్‌పూర్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత, బాలోత్రా జిల్లాలోని పచ్‌పద్రా వద్ద దేశంలోనే అత్యంత ఆధునికమైన గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఆయన దేశానికి అంకితం చేశారు. రిఫైనరీ అత్యాధునిక కంట్రోల్ రూమ్ పరిశీలించారు, జైపూర్ మెట్రో ఫేజ్-2 కి

వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు ఎటువంటి అభివృద్ధి జరగని, ఖాళీగా ఉన్న స్వచ్ఛమైన భూమిపై మొదటి నుండి నిర్మించే చమురు, గ్యాస్ లేదా ఖనిజాల పారిశ్రామిక ప్రాసెస్సింగ్ ప్లాంట్‌ను గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ అంటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తూ, పశ్చిమ ఆసియాలో జరుగుతున్న ఘర్షణలు 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని ప్రేరేపించాయని, అయితే భారతదేశం సకాలంలో తీసుకున్న నిర్ణయాలు, సమర్థవంతమైన దౌత్యం జాతీయ వనరుల వివేకవంతమైన నిర్వహణ ద్వారా ఈ సవాలును విజయవంతంగా అధిగమించిందని అన్నారు. అనేక దేశాలు ఇంధన కొరతతో కొట్టుమిట్టాడుతుండగా, భారతదేశం సంక్షోభాన్ని ఖచ్చితంగా అంచనా వేసి, సమర్థవంతమైన వ్యూహాన్ని రూపొందించి, దేశ ఇంధన భద్రతను కాపాడటానికి తన దౌత్య శక్తిని ఉపయోగించిందని ఆయన చెప్పారు. గతంలో 25 నుండి 26 దేశాల నుండి ఇంధనాన్ని దిగుమతి చేసుకునే భారతదేశం, ప్రస్తుతం తన ఇంధన వనరులను దాదాపు 40 దేశాలకు విస్తరించిందని ఆయన చెప్పారు. భారతదేశం తన రిఫైనింగ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకుందని ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద రిఫైనింగ్ దేశంగా అవతరించిందని కూడా ప్రధానమంత్రి గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా అల్లకల్లోలం నెలకొన్నప్పటికీ, దేశీయంగా వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెరగకుండా ప్రభుత్వం నిరోధించిందని ప్రధానమంత్రి చెప్పారు. పచ్‌పద్రా రిఫైనరీ భారతదేశం అభివృద్ధి చెందిన స్వయం సమృద్ధ దేశంగా మారే ప్రయాణంలో ఇదొక మైలురాయి లాంటి ప్రాజెక్ట్ అని ప్రధానమంత్రి అభివర్ణించారు. ఈ రిఫైనరీ వేలాది మందికి ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని పశ్చిమ రాజస్థాన్‌లో పారిశ్రామిక అభివృద్ధికి పెద్ద ఊపునిస్తుందని ఆయన చెప్పారు.

BYTE ... NARENDRA MODI

NSD

**REV. EVE GUJARAT-PM:**

ఈ సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇండియా సెమీకండక్టర్ మిషన్'కు భారీ ఊపునిస్తూ, గుజరాత్‌లోని సానంద్‌లో 'సీజీ సెమీ అవుట్‌సోర్స్డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్' కేంద్రాన్ని ప్రారంభించారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద 7,500 కోట్ల

రూపాయలకు పైగా పెట్టుబడితో అభివృద్ధి చేయబడిన ఈ కేంద్రం, దేశ సాంకేతిక తయారీ ప్రయాణంలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. సానంద్ చేరుకున్న వెంటనే, ప్రధానమంత్రి ఈ హైటెక్ ప్లాంట్‌ను సందర్శించి, ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ కేంద్రం పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకున్న తర్వాత, ఏటా గరిష్టంగా 5 బిలియన్ల సెమీకండక్టర్ చిప్‌లను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది మెమరీ స్టోరేజ్ సొల్యూషన్స్ కోసం అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి కూడా సహాయపడుతుంది.

NSD

**NAIDU - UDAN SCHEME:**

ఆధునికీకరించిన 'ఉడాన్' పథకం ప్రారంభం కావడం అనేది భారతదేశ ప్రాంతీయ అనుసంధాన ప్రయాణంలో తదుపరి అధ్యాయాన్ని సూచిస్తుందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ రోజు అన్నారు. సామాజిక మాధ్యమ వేదికపై చేసిన ఒక పోస్ట్‌లో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ 28 వేల 840 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో ప్రారంభించిన ఈ పథకం, టైర్-2 టైర్-3 నగరాల్లో అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ పథకం 100 కంటే ఎక్కువ కొత్త విమానాశ్రయాలు 200 హెలిప్యాడ్‌ల అభివృద్ధిని సులభతరం చేస్తుందని, దీనివల్ల లక్షలాది మంది ప్రజలకు అందుబాటు ధరలో విమాన ప్రయాణ కల సాకారమవుతుందని ఎదుగుతున్న భారతదేశ ఆకాంక్షలను అనుసంధానిస్తుందని ఆయన పేర్కొన్నారు.

NSD

**JITENDRA- LIVER EPIDEMIC:**

దేశంలో కాలేయ వ్యాధుల వ్యాప్తిని టైప్-2 డయాబెటిస్ తీవ్రతను అరికట్టడానికి ముందస్తు ఆరోగ్య సంరక్షణ, అలాగే విస్తృత ప్రజా చైతన్యంతో కూడిన ఒక జాతీయ స్థాయి మిషన్-మోడ్ స్పందన అవసరమని సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో జరిగిన 'లివర్ అండ్ మెటబాలిక్ డిసీజ్ నెట్‌వర్క్' 3వ వార్షికోత్సవ సభను ఉద్దేశించి డాక్టర్ సింగ్ మాట్లాడుతూ, ఈ వ్యాధులు ఇప్పుడు మునుపటి కంటే చాలా చిన్న వయస్సులోనే కనిపిస్తున్నాయని, దీనివల్ల ఈ సవాలు కేవలం ఒక

వైద్యపరమైన సమస్యగానే కాకుండా అంతకుమించి మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశపు మెటబాలిక్ ప్రొఫైల్గురించి ప్రస్తావిస్తూ, దేశంలోని ప్రజల జన్యుపరమైన లక్షణాల వల్ల పొట్ట భాగంలో కొవ్వు పేరుకుపోవడం ప్రత్యేకమైన భారతీయ ఫినోటైప్ లక్షణాలు కారణంగా మన దేశ జనాభా మధుమేహం, ఫ్యాటీ లివర్ గుండె సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని మంత్రి పేర్కొన్నారు. శాస్త్రీయ సంస్థల మధ్య మరింత సమన్వయం ఉండాలని కోరిన డాక్టర్ సింగ్, దేశంలో విస్తరిస్తున్న బయోటెక్నాలజీ పర్యావరణ వ్యవస్థ, జీనోమ్ మిషన్ పెద్ద ఎత్తున జరుగుతున్న జీన్ సీక్వెన్సింగ్ కార్యక్రమాలు భారతదేశపు ప్రత్యేకమైన వ్యాధుల సరళిని అర్థం చేసుకోవడానికి అపూర్వమైన అవకాశాలను అందిస్తున్నాయని చెప్పారు.

NSD

**REV RIJIJU- MONSOON SESSION:**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఇవి ఆగస్టు 13వ తేదీ వరకు కొనసాగుతాయి. జూలై 20 నుండి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఈ రోజు తెలియజేశారు. సామాజిక మాధ్యమ వేదికపై చేసిన ఒక పోస్ట్‌లో కిరణ్ రిజిజు మాట్లాడుతూ... ఈ సమావేశాలు జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, నిర్ణయాలపై దృష్టి సారిస్తాయని పేర్కొన్నారు.

NSD

**EARLY- ETHANOL EXPERT**:

ఎథనాల్ బ్లెండింగ్ కార్యక్రమాన్ని రాత్రికి రాత్రే ప్రవేశపెట్టలేదని, ఒక క్రమబద్ధమైన, దశలవారీ శాస్త్రీయమైన ప్రక్రియ ద్వారా దీనిని అమలు చేశామని పరిశ్రమ నిపుణులు తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక విలేకరుల సమావేశంలో 'ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్' మాజీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వర్తికా శుక్లా మాట్లాడుతూ... ఎథనాల్ బ్లెండింగ్ కార్యక్రమాన్ని

నిర్మాణాత్మక చర్చలు  వాటాదారుల సంప్రదింపుల కోసం 2018లోనే బహిరంగంగా అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

BYTE ... వర్తికా శుక్లా

NSD

**INDIAN ARMY - UN MEDAL:**

గ్లోబల్ శాంతిభద్రతల పరిరక్షణ మిషన్‌లో భారతదేశం అందిస్తున్న సుదీర్ఘ సహకారానికి ఒక ముఖ్యమైన గుర్తింపు లభించింది. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో లోని 'పర్మనెంట్ ఆపరేటింగ్ బేస్ సాకే' లో జరిగిన ఒక అధికారిక మెడల్ పరేడ్ కార్యక్రమంలో, కింద సేవలందిస్తున్న 651 మంది భారతీయ సైనిక సిబ్బందికి ప్రతిష్టాత్మకమైన 'యునైటెడ్ నేషన్స్ మెడల్' బహూకరించారు. యునైటెడ్ నేషన్స్ శాంతిభద్రతల మిషన్ కింద భారత బలగాలు ప్రదర్శించిన వృత్తిపరమైన నిబద్ధత, కార్యాచరణ నైపుణ్యం అంకితభావంతో కూడిన సేవలను గౌరవిస్తూ నిన్న నిర్వహించిన ఒక వేడుకలో ఈ పతకాలను అందజేశారు.

NSD

**EVE. FIFA WORLD CUP:**

ఫిఫా ప్రపంచ కప్‌లో ఈ రోజు నుండి రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ రాత్రి టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో జరగబోయే తొలి మ్యాచ్‌లో కెనడా, మొరాకోతో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 10:30 గంటలకు ప్రారంభం కానుంది. రౌండ్ ఆఫ్ 16 లోని మరొక మ్యాచ్‌లో, అమెరికాలోని ఫిలడెల్ఫియాలో పరాగ్వే, ఫ్రాన్స్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ తెల్లవారుజామున 02:30 గంటలకు ప్రారంభం కానుంది.

NSD

**FUR. REV. EVE PM- RAJASTHAN:**

Prime Minister Narendra Modi today inaugurated and laid the foundation stone for development projects worth over 1.05 lakh crore rupees in Rajasthan, marking a major push to infrastructure, energy, transport and employment generation in the state. During his day-long visit, the Prime Minister inaugurated the new terminal building at Jodhpur Airport.

Thereafter, he dedicated the country's most modern Greenfield Refinery-cum-Petrochemical Complex to the nation in Pachpadra in Balotara district . He also inspected the refinery's state-of-the-art control room, interacted with engineers and technical experts, flagged off fuel tankers, and virtually laid the foundation stone for Jaipur Metro Phase-II. **A greenfield refinery is an industrial processing plant for oil, gas, or minerals built from scratch on undeveloped clean land.** Addressing the programme , the Prime Minister said the conflict in West Asia had triggered the biggest energy crisis of the 21st century, but India successfully overcame the challenge through timely decisions, effective diplomacy and prudent management of national resources. He said while many countries struggled with fuel shortages, India accurately assessed the crisis, formulated an effective strategy and used its diplomatic strength to safeguard the country's energy security. **SB - PM MODI** Mr. Modi said India's friendly relations with countries across the world played a crucial role during the crisis. He said India, which earlier imported energy from around 25 to 26 countries, expanded its sourcing to nearly 40 countries, ensuring uninterrupted fuel supplies despite global disruptions. The Prime Minister also noted that India has significantly enhanced its refining capacity and has emerged as the world's fourth-largest refining nation.

**SB - PM MODI**

The Prime Minister said the government prevented a steep rise in domestic cooking gas prices despite global turmoil. Referring to the Pachpadra Refinery, the Prime Minister described it as a landmark project in India's journey towards becoming a developed and self-reliant nation. He said the refinery would generate employment opportunities for thousands of people and provide a major boost to industrial development in western Rajasthan. Congratulating the youth of the state, he said, the project would open new avenues of investment and economic growth in the region. Highlighting other development initiatives launched during the visit, Mr. Modi said, the newly inaugurated terminal building at Jodhpur Airport would strengthen tourism, trade and employment in the Marwar region. He said, the launch of the modified UDAN scheme from Jodhpur would improve air connectivity to smaller cities and remote areas. He also said, the long wait for resolving the water crisis in Rajasthan's Shekhawati region was nearing an end, and congratulated the people on the new development projects. He also criticised the previous Congress government for failing to address Rajasthan's long-standing water challenges, saying the present

government works with a "Nation First" approach, focusing on development for every region and every citizen. Mr. Modi also handed over appointment letters to around 54,000 youth recruited across various departments of the Government of Rajasthan.

**REV. EVE GUJARAT-PM:**
In a major boost to the India Semiconductor Mission, Prime Minister Narendra Modi inaugurated the CG Semi Outsourced Semiconductor Assembly and Test (OSAT) facility at Sanand, in Gujarat, this evening. Developed under the India Semiconductor Mission with an investment of over 7,500 crore rupees, the facility marks a major milestone in the country's tech manufacturing journey. **Immediately upon reaching Sanand, the Prime Minister toured the high-tech plant and inspected the production process. The PM also interacted closely with the engineers and operators working inside the facility.** Once fully ramped up, the facility will have an annual production capacity of up to 5 billion semiconductor chips. It will also help address the growing global demand for memory and storage solutions.

**EARLY- ETHANOL EXPERT**:

Industry experts have said that ethanol blending programme has not been introduced overnight but has been implemented through a measured, step-by-step and scientifically driven process. Addressing a press conference in New Delhi, Former Chairman and Managing Director of Engineers India Limited Vartika Shukla said that ethanol blending programme was placed in the public domain for structured discussions and stakeholder consultations in 2018.

**BYTE- VARTIKA SHUKLA**

**JITENDRA- LIVER EPIDEMIC:**

Science and Technology Minister Dr Jitendra Singh today called for a mission-mode national response driven by preventive healthcare and mass public awareness to tackle India's liver epidemic and the sharp rise in

Type-2 diabetes. Addressing the 3rd anniversary of the Liver and Metabolic Disease Network in New Delhi, Dr Singh said that these diseases are now appearing at much younger ages than before, making the challenge far more than a medical issue. Referring to India's metabolic profile, the Minister said that the country's genetic predisposition, higher prevalence of central obesity and distinct Indian phenotype make its population particularly vulnerable to diabetes, fatty liver and cardiovascular diseases. Calling for greater synergy across scientific institutions, Dr Singh said that the country's expanding biotechnology ecosystem, Genome Mission and large-scale gene sequencing programme offer unprecedented opportunities to understand India's unique disease patterns.

**REV RIJIJU- MONSOON SESSION:**

The Monsoon Session of the Parliament will commence on 20th of this month. It will continue till 13th of August. Parliamentary Affairs Minister Kiren Rijiju today informed that President Droupadi Murmu has approved the proposal of the Government to convene the Monsoon Session of Parliament from 20th July. In a social media post, Mr Rijiju said, the session will focus on meaningful debate, discussion and decisions on issues of national importance.

**NAIDU - UDAN SCHEME:**

Civil Aviation Minister Ram Mohan Naidu today highlighted that the launch of the Modified UDAN Scheme will mark the next chapter of India's regional connectivity journey. In a social media post, Mr Naidu said, the scheme, launched by Prime Minister Narendra Modi with an outlay of over 28 thousand 840 crore rupees, will strengthen connectivity in Tier-2 and Tier-3 cities. He said, the scheme will facilitate the development of over 100 new aerodromes and 200 helipads, bringing the dream of affordable air travel closer to millions and connecting the aspirations of a rising India.

**INDIAN ARMY - UN MEDAL:**

India's longstanding contribution to global peacekeeping mission received a significant recognition as 651 Indian Army personnel serving under the United Nations have been awarded the prestigious United Nations Medal during a ceremonial Medal Parade held at the Permanent Operating Base

Sake in the Democratic Republic of the Congo (DRC). The medals were presented during a ceremony held yesterday, honouring the Indian contingent for its professionalism, operational excellence and dedicated service under the United Nations peacekeeping mission.

## EVE. FIFA WORLD CUP:

In FIFA World Cup, The Round of 16 will start from today with Canada taking on Morocco in Houston, Texas tonight. The match is scheduled to begin at 10:30 PM IST. In another round of 16 fixture, Paraguay will take on France at Philadelphia in United States. The match is scheduled to kick off at 02:30 AM.